# మీ సేవ

సులభంగా, వేగంగా





# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 2 | ఏప్రిల్ | 2026 | పేజీలు 6 | www.manamepaper.com


# మీసేవ చార్జీలు పెంపు

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

కలెక్టర్ బి చంద్రశేఖర్



**₹ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతమున్న మీసేవ చార్జీలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఏ" కేటగిరిలో ప్రస్తుతం 35 రూపాయలు ఉన్న మీసేవ చార్జీలు 62 రూపాయలకు," బి" కేటగిరి లో 45 రూపాయలు ఉన్న చార్జీలు 80 రూపాయలకు పెంచినట్లు ఆయన తెలిపారు.**

నల్లగొండ-ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) : బిల్లుల చెల్లింపుకు సంబంధించి 20 రూపాయలు ఉన్న బిల్లులను 35కు, 25 రూపాయల బిల్లును 44 రూపాయలకు, 30 రూపాయల బిల్లును 53 రూపాయలకు పెంచడం జరిగిందని , అలాగే విద్యుత్ డిస్కం కంపెనీలకు చెల్లింపు ఛార్జిలకు సంబంధించి 200 లోపు ఛార్జిలకు 2 రూపాయల నుండి 4 రూపాయలకు, 201 నుండి 1000 రూపాయల ఛార్జిలకు 5 నుండి 9 రూపాయలకు,1001 నుండి 2500 రూపాయల ఛార్జిలకు 10 నుండి 18 రూపాయలకు, 2500 రూపాయల ఛార్జిలకు పైన వాటికి 25 నుండి 44 రూపాయలకు పెంచటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. మీ సేవ నిర్వహకులు పైన పేర్కొన్న చార్జీలకు మించి అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.




# చికెన్ షాపులు బంద్

## ఫౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి

## అసోసియేషన్ నిర్వహాకుల నిరసన ర్యాలీ

**కార్పోరేట్ ఫౌల్ట్రీ యజమానులు సిండికేట్‌గా మారి ట్రేడర్లకు చిన్న దుకాణాలకు ఇచ్చే మార్జిన్ను తగ్గించడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని అధ్యక్షుడు ఉప్పరి నరసింహా ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.కార్పోరేట్ ఫౌల్ట్రీ యజమానులు సిండికెట్ కు నిరసనగా బుధవారం తెలంగాణ రాష్ట్ర డికెన్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చికెన్ షాపుల బంద్ కు మద్దతుగా ఎన్జీ కళాశాల నుండి బారీగా ర్యాలీ నిర్వహించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.**

నల్గొండ – ఏప్రిల్ 1 ( మనం న్యూస్) : ఈ సందర్భంగా నల్లగొండ చికెన్ ట్రేడర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఉట్టబోయిన అంజయ్య, బికిన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వింజమూరి లక్ష్మన్ తో కలిసి అధ్యక్షుడు మాట్లాడుతూ ఫౌల్ట్రీ కంపెనీలు రోజుకో విధంగా చికెన్ ధరలు నిర్ణయిండంలో తాము ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.ఫౌల్ట్రీయాజమానులతో ప్రభుత్వ చర్చలు జరిపి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.28 పెద్ద కంపెనీలలో వెన్కప్,స్నేహా కంపెనీలు లాభాలు

- మిగతా 2లో..




# మహనీయుల జీవితం భావితరాలకు స్ఫూర్తి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట ఏప్రిల్ 01 (మనం ప్రతినిధి) : మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.ఏప్రిల్ నెలలో

- మిగతా 2లో..



# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

**న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞాన సుందర్**

తుంగతుర్తి: ఏప్రిల్ 1( , మనం న్యూస్) : మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు ఆవరణ ముందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి బుధవారం పాలాభిషేకం చేశారు. న్యాయవాదులపై దాడులు, హత్యల నేపథ్యంలో ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయడం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞాన సుందర్ హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాదులు తమ రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నారని, చట్టాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జిల్లా కుమారస్వామి, హరిచరణ్, రవికుమార్, వజీర్, ప్రతాప్, రాజు, సైదులు, ప్రజలు పాల్గొన్నారు.

# చికెన్ షాపులు బంద్

మొదటి పేజీ తరువాయి

ఆర్జిస్తున్నాయని అన్నారు.గతంలో రైతుల నుండి నేరుగా చికెన్ షాపు నుండి కోళ్లు తెచ్చుకునే వాళ్లం ఇప్పుడ సిండికెట్ గా మారి పెద్ద కంపెనీలు కోడి పిల్లలను ఇచ్చి వాటిని పెంచి వాళ్లే ధరలను కేటాయిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. కార్పోరేట్ వ్యవస్థను వారు చేతుల్లోకి తీసుకోవడంతో కెన్ సెంటర్ యాజమానులు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. గతంలో 30 నుంచి 40 మార్జిన్ ఇచ్చే వారు ప్రస్తుతం 10 రూపాయలు కూడా ఇవ్వకపోవడంతో చికెన్ షాపులు నడపలేక పోతున్నామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 5500 చికెన్ షాపులు మూసివేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో సంఘం ఉపాధ్యాక్షుడు ముంత శ్రీను,కోశాధికారి కట్లకుంట్ల శ్రీశైలం,కట్ల సైదులు,సలీమోద్దిన్,కట్ల యాదయ్య,బెల్లి రవి,వీరమల్ల కనకయ్య,పల్లా లింగయ్య,ఉప్పరి వెంకన్న, లింగస్వామి,ఉమెయర్, అహ్మద్,యాకుబ్ లు పాల్గొన్నారు.



# ఆరోగ్య లక్ష్మీ కమిటీ ఎన్నిక

**చైర్ పర్సన్ గా ఉపసర్పంచ్ చెన్ను స్వప్న**

పెన్ పహాడ్ ఏప్రిల్ 01(మనం న్యూస్) : మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్ 2 యందు బుధవారం నిర్వహించిన అంగన్వాడి స్థాయి పర్యవేక్షణ,సహాయక కమిటీ (ఏ ఎల్ ఎం ఎస్ సి) సమావేశంలో ఆరోగ్య లక్ష్మీ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు కమిటీ చైర్పర్సన్గా ఉప సర్పంచ్ చెన్ను స్వప్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా అంగన్వాడీ కార్యకర్త సంఘం కన్వీనర్ వనం యాదమ్మ తెలిపారు చైర్పర్సన్గా బాధ్యతలు స్వీకరించిన చెన్ను స్వప్న మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ తన ప్రధాన లక్ష్యమని తెలిపారు ఆరోగ్య లక్ష్మీ పథకం ద్వారా అందించే పోషకాహారం,సేవలు అర్హులకు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో కమిటీని సమర్థవంతంగా నడిపించి,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు కమిటీ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది చెన్ను స్వప్నను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితం భావితరాలకు స్ఫూర్తి



మొదటి పేజీ తరువాయి

నిర్వహించు కోనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల నేపథ్యంలో ఏర్పాట్ల పై బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ముందస్తు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... మహనీయుల జయంతి సందర్భంగా వారిని ఆదర్శంగా తీసుకొని వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మహనీయుల చరిత్ర అందరికీ తెలిసేలా విద్యా సంస్థల్లో వ్యాచరచన పోటీలు నిర్వహించాలని ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రణాళిక బద్దంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా కార్యక్రమం జరుగు ప్రదేశంలో మంచినీరు, టెంట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమాజం అంటే అన్ని వర్గాల ప్రజలు ఒక్కటేనని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులను, నాయకులను, ప్రజలను కార్యక్రమానికి ఆహ్వానించాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం చేపట్టిందని అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించేందుకు నేడు మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. సమాజంలో మార్పు రావడానికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధి కొరకు ఎస్సి సబ్ ప్లాన్ తీసుకురావడం జరిగిందని, సమస్యల పరిష్కారానికి సమగ్రంగా అందరూ కలిసి ముందుకు వెళ్తే భవిష్యత్లో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అమ్మ ఆదర్శ, గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు, మరమ్మతుల కొరకు జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించడం జరిగిందని మరియు అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, కాస్మోటిక్ చార్జీలు అందించడం జరుగుతుందని, మిగిలిన సమస్యలపై నివేదిక అందిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని వెల్లడించారు. తుంగతుర్తి లో 5 లక్షలతో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన్ కోసం ప్రత్యేక కేటగిరి కింద నిధులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.ఏప్రిల్ 14 వరకు అన్ని పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు. అట్రాసిటీ కేసులను పరిష్కరిస్తామని, ప్రభుత్వం ఎస్సి కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సి, ఎస్టీ, బీసీ గురుకులలో ప్రత్యేక నిఘా పెట్టి ఎక్కడ తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు మంజూరైన 03 యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పనులు పురోగతిలో ఉన్నాయని, వారం వారం పనుల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారులు దయానందరాణి, శంకర్, నరసింహారావు నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ఈద ప్రవీణ్, వల్దాసు లక్ష్మీ శ్రీనివాస్, పడిదల సైదులు, ఇందు శ్రీ అనిల్ ములకలపల్లి రాములు, నెమ్మది వెంకటేశ్వర్లు, దున్న శ్యామ్, వల్లపట్ల దయానంద్, కోట గోపి, బొజ్జ సైదులు, చింత బాబు పాల్గొన్నారు.

# చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**డీఎస్పీ శివరాం రెడ్డి**



నల్లగొండ – ఏప్రిల్ 1( మనం న్యూస్) : వేసవి కాలంలో రోజురోజుకు పెరుగుతున్న ఎండల దృష్ట్యా సామాన్యుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రలను సద్వినియోగం చేసుకోవాలని డిఎస్పి శివరాం రెడ్డి అన్నారు.నల్గొండలోని అర్జాలబావి కేంద్రంగా శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో బాటసారుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గర్వకారణమని కొనియాడారు.సేవయే లక్ష్యంగా పని చేస్తున్న శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఎస్సై గోపాలరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సిరిప్రగడ శ్రీనివాస శర్మ,యూత్ అధ్యక్షులు సిరిప్రగడ చరణ్ కుమార్ శర్మ,కోశాధికారి సిరిప్రగడ వసంత,సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# గాయపడిన గీత కార్మికుని పరామర్శ

జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 01(మనం న్యూస్) : జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పల్స యాదయ్య అనే గీత కార్మికుడు తాడిచెట్టు పై నుండి కిందపడడంతో కేజీకేస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబుగౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడటం వల్ల వెన్నుపూస విరిగిందని నిత్యం జీవనోపాధి గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తూ ఈ పేదరిక కుటుంబాన్ని ప్రభుత్వము ఆదుకోవాలని డిమాండ్ చేశారు.





## నూతన తాసిల్దార్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

చింతలపాలెం ఏప్రిల్ 1 మనం న్యూస్) : చింతలపాలెం మండల నూతన తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన బుసిరెడ్డి రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నంది రెడ్డి ఇంద్రారెడ్డి, దొండపాడు గ్రామ ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వదినేపల్లి ఉపసర్పంచ్ హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమిరామ బ్రహ్మం, తుమ్మేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం లో అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని స్థానిక సమస్యలపై సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.




## బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

చౌటుప్పల్, ఏప్రిల్ 1(మనం న్యూస్) : చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్‌లో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు చెన్నూరి రాధాకిషన్‌రావు, కానుగుల వెంకటయ్యల అధ్యక్షతన నూతన పాలకవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్షులు తాడూరి పరమేశ్ మాట్లాడారు. భవిష్యత్తులో చౌటుప్పల్ పట్టణంలో మరో అడిషనల్ కోర్టు, సబ్ కోర్టు, కోర్టులకు కావాల్సిన శాశ్వత భవన నిర్మాణం కోసం నూతన పాలకవర్గం కృషిచేస్తుందని తెలిపారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బాల్యం వెంకటాచలం నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధానకార్యదర్శిగా పడమటి మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా పిట్టల బిక్షమయ్య, సహాయకార్యదర్శిగా మక్తాల నర్సింహాగౌడ్, లైబ్రరీ సెక్రటరీగా నర్రి స్వామి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా దేశగోని శ్రీశైలం, మహిళా ప్రతినిధిగా నకిరేకంటి జ్యోతి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్స్ గా ఎమ్‌డి.ఖయ్యూమ్ పాషా, పిల్లలమర్రి కిరణ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ఎలమోని శ్రీనివాస్, న్యాయవాదులు రాపోలు వేణు, ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, జెల్ల రమేశ్, బడుగు శ్రీకాంత్, జక్కర్తి శేఖర్, దాచేపల్లి చంద్రబాబు, బొంగు గోపాల్, కట్టెల లింగస్వామి, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## నలంద డిగ్రీ కళాశాలలో సిగ్నేచర్ డే

చౌటుప్పల్, ఏప్రిల్ 1(మనం న్యూస్) : చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులు బుధవారం సిగ్నేచర్ డే జ్ఞాపకాల సంతకం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ మూడు సంవత్సరాల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. విద్యార్థులు ఒకరి సంతకాలను మరొకరు సేకరించుకొని, దుఃఖంతో వీడ్కోలు చెప్పుకున్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరం టిబి ఎక్స్‌రే క్యాంప్



సూర్యాపేట, ఏప్రిల్ 01 (మనం ప్రతినిధి) : యూపీహెచ్‌సీ అంబేద్కర్ నగర్ లో ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరంతో పాటు క్షయవ్యాధి (టిబి) నిర్ధారణ కోసం ఎక్స్‌రే క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు. టిబి వ్యాధిని ముందస్తుగా గుర్తించి, నివారణ చర్యలు చేపట్టడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా టిబి లక్షణాలు ఉన్న రోగులకు ఛాతీ ఎక్స్‌రేలు నిర్వహించగా, అనుమానిత రోగుల నుంచి కఫం (స్పుటం) నమూనాలను సేకరించి తదుపరి పరీక్షల కోసం పంపించారు. క్యాంప్‌ను 17వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి బైరబోయిన శ్రీదేవి. 35వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి శ్రీవిద్య కర్ణాకర్ . సందర్శించి రోగులతో మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని ప్రజలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య సిబ్బంది సేవలను ప్రశంసిస్తూ, టిబి నిర్మూలనలో ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం డా. అమూల్య నిమ్మల గారు, మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, ఆరోగ్య సిబ్బంది అందరూ పాల్గొని సేవలు అందించారు. టిబి రహిత సమాజ నిర్మాణానికి ఇలాంటి శిబిరాలు దోహదపడతాయని నిర్వాహకులు స్పష్టం చేశారు.



# ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడం కోసమే వైద్య శిబిరాలు

**మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేశ్‌గౌడ్, వైస్‌ఛైర్మన్ గోశిక వినయ్‌కుమార్**



చౌటుప్పల్, ఏప్రిల్ 1(మనం న్యూస్) : ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడం కోసమే వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేశ్‌గౌడ్, వైస్‌ఛైర్మన్ గోశిక వినయ్‌కుమార్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ హెల్త్ క్యాంపును బుధవారం ఛైర్‌పర్సన్ పావనితో కలిసి వైస్‌ఛైర్మన్ వినయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 9,10,11,19 వార్డుల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం తమ ప్రథమ ప్రాధాన్యం అన్నారు. ఈ హెల్త్ క్యాంపు ద్వారా అందరికి అవసరమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమన్నారు. అంతకుముందు ప్రజలకు బీపీ, షుగర్, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి, ఎక్స్ రేలు తీశారు. అవసరమైన వారికి మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేప రమ్యరాజు, చౌటుప్పల్ డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ యశోద, టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ, భువనగిరి డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుమన్‌కల్యాణ్, డాక్టర్ జయంత్, ప్రణతి, లక్ష్మీ, పద్మ, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, సైదులు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ధరిత్రి దినోత్సవ సదస్సు కరపత్ర ఆవిష్కరణ

**దరిత్రిని కాపాడుకోవడం మనందరి బాధ్యత**

**అటవీ శాఖ డివిజనల్ అధికారి శ్రీనివాస్**

నల్లగొండ –ఏప్రిల్ 1( మనం న్యూస్) : మునుగోడు మండల కేంద్రం లో ధరిత్రి దినోత్సవ సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు అటవీ శాఖ డివిజనల్ నల్గొండ అధికారి వై శ్రీనివాస్ అనంతరం వారు మాట్లాడుతూ,దరిత్రిని కాపాడుకోవడం ప్రజల అందరి బాధ్యత అని అన్నారు. ఈ నెల 22న ధరిత్రి దినోత్సవం పురస్కరించుకొని నల్లగొండ జిల్లా కేంద్రంలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం నిర్వహించే సదస్సు కరపత్రాన్ని మునుగోడు అటవీ ఆఫీస్ యందు మా చేతిలో మీదుగా ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భూమిని కాపాడుకోవాలంటే ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా కాలుష్య కారకాలను వాడకుండా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా, ఇండియన్ ఎన్వి రాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ, ధరిత్రి దినోత్సవం ప్రతి ఒక్కరు విధిగా జరుపుకొని విరివిరిగా మొక్కలు నాటి భూమిని కాపాడాల్సిన బాధ్యత మానవాళి పై ఉందని ఆయన అన్నారు. నల్లగొండలో జరిగే ధరిత్రి సదస్సును ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట నరసింహా చారి, ఎండి అఫీస్ ఖాన్ ఫారెస్ట్ రేంజ్ అధికారి మునుగోడు, ఎస్ సుచరిత డిప్యూటీ రేంజ్ అధికారి , ఎం రాములు డిప్యూటీ రేంజ్ అధికారి, బి అఖిలేష్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి, ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షులు జిట్టగోని వెంకటేశం, సామాజిక ఉద్యమ నాయకులు గుర్రాల పరమేష్, పందుల బిక్షం, జర్నలిస్టు నాయకులు ఐతరాజు సత్యం, ఉదయ్, లావణ్య, చందన, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా చెరువు మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు



ఆత్మకూర్ ఎస్. ఏప్రిల్ 01 మనం న్యూస్ : మండల పరిధిలోని నెమ్మికల్ పోల్కమ్మ కుంట చెరువులో గత 20 రోజులుగా అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని తహశీల్దారు అమీన్ సింగ్ తెలిపారు. బుధవారం చెరువుల అక్రమట్టి తరలిస్తున్న విషయమై పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి ఆయన పోలకమ్మకుంటలో మట్టి గుంతలను పరిశీలించారు. అనంతరం మైనింగ్, ఇరిగేషన్ అధికారులతో అక్రమంగా మట్టి తరలించి ప్రైవేటు భూములలో పోసిన మట్టికుప్పలను సీజ్ చేశారు. దండు మైసమ్మ సమీపంలోని హాయాతి ఫంక్షన్ హాల్ పక్కన పోసిన మట్టి కుప్పలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎక్కడైనా చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు చేసినట్లయితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. నెమ్మికల్ లోని మూడు జేసిబిలను బైండోవర్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వారి వెంట ఇరిగేషన్ ఎఇ చరణ్ మైనింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లు ప్రభుత్వం ఆమోదం పట్ల హర్షం

**జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సత్యనారాయణ**



తుంగతుర్తి: ఏప్రిల్ 1,(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుకు శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించడం శుభసూచికమని న్యాయవాదులు కొనియాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి న్యాయవాదులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఏ ఎల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ విధంగా పరిష్కారం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ నాయకులు కుమార స్వామి, హరి చరణ్, శ్రీనివాస్, సతీష్, ప్రతాప్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణం కార్మిక సంఘ సమావేశం

పాలకీడు ఏప్రిల్ 01 (మనం ప్రతినిధి) : మండల పరిధిలోని మిగడం పాడు తండా గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) జిల్లా నాయకులు మండల అధ్యక్షుడు ధనావత్ నెహ్రూ నాయక్ అధ్యక్షతన బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు డిమాండ్లపై విస్తృతంగా చర్చించారు కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పథకాల అమలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. జీవో నెంబర్ 12 ను సవరించాలని సివిస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని కోరారు కార్మికులు కార్డు నమోదు చేసుకున్న వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రస్తుతం ఉన్న ఒక సంవత్సరం గడువు నిబంధనను తొలగించాలని లేబర్ అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలను కల్పించాలని పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని 60 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి పెన్షన్ సదుపాయం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు. మండల ప్రధాన కార్యదర్శి రూపవతి ఏడుకొండలు, బాలు ,శంకర్, గోపాల్, రుతమ్మ, విజయ, బుజ్జి ,మౌనిక తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలి : డిఎల్పిఓ

ఆత్మకూర్ ఎస్ . ఏప్రిల్ 01 మనం న్యూస్ : 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమాల్లో భాగంగా నేడు గ్రామ గ్రామాన గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించాలని డిఎల్ పి ఓ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నసింపేట గ్రామపంచాయతీని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి, గ్రామంలోని పలు విధులను పరిశీలించి పరిశుభ్రతను పాటించాలని అన్నారు. గ్రామ సభలలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఆయన వెంట ఎంపీడీవో హాసీం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# మద్దికుంట్ల వెంకన్న మృతి పార్టీకి తీరనిలోటు

సూర్యాపేట ఏప్రిల్ 01 (మనం ప్రతినిధి) : మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ కు చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మద్దికుంట్ల వెంకన్న మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉంటున్న కుడకుడ 15 వ వార్డుకు చెందిన సిపిఎం నాయకులు మద్దికుంట్ల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందడంతో వారి భౌతిక గాయం పై ఎర్రజెండా కప్పి, పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామంలో పార్టీ కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం వెంకన్న ముందు వరుసలో ఉండి సిపిఎం పార్టీ నిర్వహించిన అనేక పోరాటాల్లో పాల్గొన్నాడని అన్నారు. రైతు సంఘం నాయకుడిగా రైతన్న ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడని తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆత్మహత్యలు నివారించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాలలో వెంకన్న పాల్గొన్నాడనీ తెలిపారు. వెంకన్న మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ పక్షాన వారి కుటుంబానికి సంతాపం సానుభూతి ప్రకటించారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి కమిటీ సభ్యులు ఉయ్యాల నగేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బడిబాటలో విద్యార్థుల నమోదు పెంపునకు ర్యాలీ

పెన్‌పహాడ్ ఏప్రిల్ 1(మనం న్యూస్) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ బడిబాటలో తహసీల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన మండల విద్యాధికారి నకిరేకంటి రవి ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు విద్యార్థుల నమోదు పెంపు, బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో చేర్పించడమే ఈబడి బాట ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి వెంటనే పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు అలాగే ప్రైవేట్ పాఠశాలలకు వెళు న్న విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకుని, ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తున్న నాణ్యమైన విద్య,ఉచిత పుస్తకాలు,యూనిఫాం, మధ్యాహ్న భోజనం, రానున్న విద్యా సంవత్సరంలో అందించనున్న సౌకర్యాలను వివరించారు ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకూడదనే లక్ష్యంతో సమిష్టిగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపు కోసం గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పని చేయాలని తహసీల్దార్ సూచించారు అదేవిధంగా వివిధ గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్సై కస్తాల గోపికృష్ణ, సర్పంచ్ వగ్గు రవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం

**ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానీ రెడ్డి**




నల్లగొండ- ఏప్రిల్ 1( మనం న్యూస్) : క్రెడాయ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ప్రయాణికులకు చలివేంద్రంతోపాటు మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయమని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి కమిటీ సభ్యులను అభినందించారు. నల్గొండ బస్టాండ్ ఆవరణంలో క్రెడాయ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రెడాయ్ వారు మూడు సంవత్సరాల నుండి వేసవికాలంలో ప్రతిరోజు బస్టాండ్ నుండి 40 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీలో ప్రయాణం చేస్తారని వారి దాహార్తిని తీర్చడం కోసం మంచినీళ్లతో పాటు మజ్జిగ పంపిణీ అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమంచి రాజలింగము మాట్లాడుతూ 8 మంది సభ్యుల సహకారంతో ఈ మజ్జిగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని దాతలు నాతోపాటు బండారు ప్రసాద్,బుర్రి శ్రీనివాస్ రెడ్డి నాంపల్లి మనోహర్, దూదిపాల వెంకటరెడ్డి, పిల్లి కృష్ణంరాజు యాదవ్, సముద్రాల శ్రీనివాస్ రావు, గంజి రమేష్ ల సహకారంతో ఏర్పాటు చేశామని తెలియజేశారు. కార్యక్రమంలో చైర్మన్ ఏచూరి భాస్కర్,ఆర్టీసీ డిఎం రమణ, సభ్యులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఆర్టీసీ సిబ్బంది బోనగిరి నరేందర్ నాయక్, సద్దాం హుస్సేన్, ఊర శివ సాయి ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.




# నేడు సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

**ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ- ఏప్రిల్ 1 (మనం న్యూస్) : నల్గొండ పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో వెనుక విద్యానగర్ , బోయవాడ నందు నిర్మించిన సాయి నైసా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను నేడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించనున్నారు ,మంత్రితోపాటు నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , నగర డిప్యూటీ మేయర్ ఎండి అష్రఫ్ అలీ తోపాటు స్థానిక కార్పొరేటర్ కవిత కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి హాజరుకానున్నారు. వారితోపాటు సాయి నైజా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ రాపోలు దత్త గణేశం, మేనేజింగ్ డైరెక్టర్ రాపోలు అవశీతు, డాక్టర్లు రాహుల్ అనిల్ కుమార్ , రాపోలు దివ్య పాల్గొననున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాపోలు దత్త గణేశం మాట్లాడుతూ నల్గొండ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు తమ ఆసుపత్రిలో ఇచ్చే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అత్యాధునికమైన సౌకర్యాలతో హాస్పిటల్ నిర్మించామని అన్నారు. తక్కువ ధరలతోనే నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు.

# టిపిసీసీ సాంస్కృతిక సేన నూతన కమిటీ ఎన్నిక



తుంగతుర్తి ఏప్రిల్ 01 (మనం న్యూస్) : టిపిసీసీ సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ ప్రకటించారు. బుధవారం తుంగతుర్తి మండలం కేంద్రంలోని దివంగత నేత,మాజీ మంత్రి రాశీరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా నూతన కమిటీని పూర్తి స్థాయిలో వేయడం జరిగిందని,దీనిపై భవిష్యత్ ప్రణాళికను కూడా త్వరలోనే రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఏఐసిసి కమిటీ సభ్యులు రాశీరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూచన మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, రైతు వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ సలహాలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

**ఎన్నికైన నూతన కమిటీ**

జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్,జిల్లా కార్యదర్శి సంపతి విష్ణు,సహాయ కార్యదర్శి వల్లాల ఖాజా,జిల్లా ప్రచార కార్యదర్శి వెంకటేష్,సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ వంగూరి నరేష్,మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఎర్ర రాధిక,జిల్లా ఉపాధ్యక్షులు శాంతి, సరస్వతి, "ంగతుర్తి మండల ప్రధాన కార్యదర్శి జలంధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో తుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

# కొత్తలాపూర్ శివారులో ప్రభుత్వ భూమిపై అక్రమ రహదారి..?

సంగారెడ్డి ఏప్రిల్01 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కుతుబ్షాహీపేట శివారు పరిధిలోని సర్వే నంబర్ 16లో ఉన్న సుమారు 2 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిపై వివాదం నెలకొంది. ఈ భూమిని గతంలో డా. కృష్ణయ్య కొనుగోలు చేసి మామిడి తోటగా అభివృద్ధి చేసినట్లు సమాచారం. ఆయన మరణం అనంతరం రెవెన్యూ అధికారులు భూమిని ఖరీజ్ ఖాతాలో నమోదు చేసి ప్రభుత్వ అధీనంలోకి తీసుకున్నారు. అయితే, రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ భూమిని వెనుక భాగంలో ఉన్న కొట్లాపూర్ శివారు పరిశ్రమ స్థలానికి వెళ్లే మార్గంగా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరిశ్రమ ఏర్పాటుకు భూమి చదును చేసే క్రమంలో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే మామిడి తోటను తొలగించి రహదారి ఏర్పాటుచేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక మండలానికి చెందిన భూమి అవసరాల కోసం మరో మండలంలోని ప్రభుత్వ భూమిని వినియోగించడం చట్టబద్ధమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికుల ఆందోళనతో ఈ వ్యవహారం మరింత ఉద్రిక్తతకు దారితీసే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీనిధి రుణాల్లో అవకతవకలు..!

**లక్షల్లో వెలుగు చూసినా అక్రమాలు!**

**గత నాలుగు రోజులుగా జరుగుతున్న విచారణ**

**విబికే చనిపోవడంతో అవకతవకల నగదు రాబట్టడం ప్రశ్నార్థకం?**

పెన్ పహాడ్ ఏప్రిల్ 01 (మనం న్యూస్): మండలంలోని అనంతారం గ్రామంలో గత నాలుగు రోజులుగా శ్రీనిధి రుణాల అవకతవకలపై నిర్వహించిన సామాజిక తనిఖీల్లో అనేక అక్రమాలు బయటపడ్డాయి గ్రామంలో 30 సమభావన సంఘాలు వి బి కే వన్ సంఘ బంధం కింద కొనసాగుతుండగా అందులో 15 సంఘాలకి చెందిన సభ్యులు 46 మందికి శ్రీనిధి రుణాలు 2018 సంవత్సరం నుండి 2023 సంవత్సర వరకు మంజూరు చేయగా మంజూరి చేసిన రుణాల రికవరీలో అనేక అవకతవకలకు పాల్పడ్డట్టు వెల్లడైంది గతంలో అనేక పర్యాయాలు తెలుగులోకి వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. ఏపీఎం దాసరి అంజయ్య తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి గ్రామంలో 46 మందికి శ్రీనిధి నుండి రూ.29 లక్షల 97,632 రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఇందులో సంఘ బంధం వన్ వీబికే రూ.9 లక్షల 38వేల 889 సొంత ఖర్చులకు లబ్ధిదారుల నుండి వసూలు చేసి వాడుకున్నట్లు ఈ సొమ్ము వడ్డీతో సహా 19 లక్షలు అయిందని తెలిపారు. ఇదే సాకుతో లబ్ధిదారులు కూడా రూ.2 లక్షల 37 వేల 299 కట్టకుండా ఆపడంతో లబ్ధిదారుల నుండి రావాల్సి ఉన్నదని తెలిపారు అయితే తాము చెల్లించిన సొమ్ము సొంతానికి వాడుకున్న విబికేపై చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు అయితే విబికే లలితమ్మ మరణించడంతో ఎలా వసూలు చేస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. మేము చెల్లించిన పైకాన్ని వసూలు చేయాల్సిందేనంటూ లబ్ధిదారులు సమావేశంలో పెద్ద ఎత్తున గొడవ చేశారు గతంలో అనేక పర్యాయాలు సమావేశాలు నిర్వహించారు అధికారులు మాకు న్యాయం చేయలేదని ఇప్పటికైనా అధికారులు న్యాయం చేయాలని కోరారు... ఈ కార్యక్రమంలో సంఘ బంధం అధ్యక్షురాలు షేక్ అలీమా, ఆడిట్ ఎస్ఆర్పి జె మౌనిక, డిఆర్పి రజిత, శ్రీనిధి మేనేజర్ జ్యోతి,వివో ఏ ఆశ, వెంకటరమణ పాల్గొన్నారు.



# ఏప్రిల్ నెలాఖరు వరకు ఎస్సారెస్పీ నీళ్లు విడుదల చేయాలి

**బిఆర్ఎస్ మండల ప్రతినిధి వర్గం**

**తుంగతుర్తి తహసిల్దార్‌కు మెమొరాండం**



తుంగతుర్తి, ఏప్రిల్ 1, (మనం న్యూస్) : ఎస్ఆర్ఎస్పి జలాలు ఈ నెల 3వ తారీకు వరకే చివరి విడత నీటి విడుదల పూర్తి అవుతుందని ఇరిగేషన్ అధికారులు ప్రకటించడం తో తుంగతుర్తి మండలం లో రెండువేల ఎకరాల వరి పంట ఎండిపోతుందని. వెంటనే జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఏప్రిల్ నెలాఖరు వరకు నీటిని విడుదల చేయాలని. మండల తహసీల్దార్ కు మెమొరాండం అందించడం జరిగింది.. ప్రభుత్వం నీటి విడుదల ఆలస్యంగా విడుదల చేయడం వలన రైతులు లేటుగా నాట్లు వేశారని. వాటిని కాపాడేవిధంగా నీరు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ అధికారులు స్పందించకుంటే ప్రజాపాలన.. సమావేశాల్లో రైతాంగం ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్.మండలనాయకులు. తునికిసాయిలు. గోపగాని రమేష్. తడకమళ్ళ రవికుమార్. సోమనర్సయ్య. వెంకటయ్య. వెంకటేష్. సాయికిరణ్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక హక్కులపై కేంద్ర ప్రభుత్వ దాడి

**4 లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలి**

**చట్టాల మార్పు కాదు -కార్మిక హక్కుల అపహరన**

నల్లగొండ –ఏప్రిల్ 1 (మనం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం నేటి నుండి అమలు చేయబోతున్న నూతన 4 లేబర్ కోడ్లు కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి అని,ఇది చట్టాల మార్పు కాదు -- కార్మిక హక్కుల అపహరణ అని . ఈ కోడ్లు కార్మికుల శ్రమను చౌకగా మార్చి, పెద్ద కార్పొరేట్ సంస్థల లాభాల కోసం రూపొందించిన దోపిడీ విధానాలు మాత్రమేనని, దీనిని వ్యతిరేకిస్తూ జాతీయ పిలుపులో భాగంగా ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ సుభాష్ విగ్రహం వద్ద "బ్లాక్ డే"గా పాటిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి సీఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరా రెడ్డి, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు బొల్లుగిరి నరసింహలి మాట్లాడుతూ కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం ప్రతి కార్మికుడు ఈ పోరాటంలో భాగస్వామి కావాలని పిలుపునిస్తున్నామన్నారు.

**పని గంటల పెంపు- శ్రమ దోపిడీ పెరుగుదల**

కొత్త కోడ్ల ద్వారా పని గంటలను పెంచే అవకాశం ఉందన్నారు. ఇది కార్మికుల ఆరోగ్యం, జీవన నాణ్యతను దెబ్బతీస్తుందని, ఉద్యోగ భద్రత లేకపోవడం 300 మందికి లోపల ఉద్యోగులు ఉన్న సంస్థల్లో ప్రభుత్వం అనుమతి లేకుండా ఉద్యోగాలను తొలగించే స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా ఉద్యోగ భద్రత పూర్తిగా నశిస్తుందన్నారు. యూనియన్ హక్కులపై పరిమితులు పెట్టారని కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడం, సమ్మె చేయడం వంటి హక్కులను పరిమితం చేస్తూ కార్మికుల స్వరాన్ని అణచివేయడం జరుగుతోంద న్నారు. కాంట్రాక్ట్ వ్యవస్థ పెరుగుదల పర్మినెంట్ ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగాలను ప్రోత్సహించడం ద్వారా కార్మికులను అస్థిర జీవితానికి నెట్టివేస్తున్నారన్నారు. వేతనాలు, సంక్షేమంపై దెబ్బ మినిమమ్ వేతనాలు, బోనస్, సామాజిక భద్రత వంటి అంశాలను బలహీనపరచి కార్మికుల హక్కులను తగ్గిస్తున్నారన్నారు . అందుకే కేంద్ర ప్రభుత్వంను వెంటనే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను బలోపేతం చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత, గౌరవప్రద వేతనాలు కల్పించాలని, కాంట్రాక్ట్ వ్యవస్థను తగ్గించి పర్మినెంట్ ఉద్యోగాలను పెంచాలి. యూనియన్ హక్కులను పూర్తిగా రక్షించాలని డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ లేబర్ కోడ్లు కార్మికుల భవిష్యత్తుపై దాడి అని . ఇది కేవలం చట్టాల మార్పు కాదని --కార్మిక హక్కుల అపహరణ. కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా, కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి సలీం,ఇటుక్ జిల్లా కార్యదర్శి సుంకిశాల వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి దొనకొండ వెంకన్న ఇఫటు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మిడి నగేష్,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండేపల్లి సత్తయ్య, అవుట రవి, వివిధ సంఘాల నాయకులు ఏం నందం, సంబి రెడ్డి, యూసుఫ్, నాగరాజు, నరసింహ , సీతరాములు ,శంకర్, ఇందూరి సాగర్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ వేముల వీరేశానికి సన్మానం

**గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో కార్యక్రమం**

నల్లగొండ –ఏప్రిల్ 1( మనం న్యూస్) : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్‌గా ఎంపికైన ఎమ్మెల్యే వేముల వీరేశం మరియు పుష్ప దంపతులకు నకిరేకల్ వారి నివాసంలో చేనేత శాలువాతో సత్కరించి ,గాంధీ విగ్రహాన్ని అందజేసి ఘన సన్మానం నిర్వహించారు. రైతు దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి సంబంధించిన ఆల్బమ్‌ను మర్యాదపూర్వకంగా అందజేశారు. సమాజానికి చేసిన సేవలను గుర్తిస్తూ, పాల్గొన్నవారు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అత్యవసరమని, రైతులకు ఆర్గానిక్ పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో మరియు వ్యవసాయ క్షేత్రంలో వీలైనంతవరకు సేంద్రియ పద్ధతిలోకూరగాయలు పండించుకోవాలని,అలాగే ప్రభుత్వం రైతులకు సరైన మార్గదర్శకాలు, సాంకేతిక సహాయం అందించాలని , గో ఆధారిత వ్యవసాయానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. తెలంగాణలో గాంధీజీ ఎత్తైన విగ్రహానికి మద్దతుగా ప్రతి నియోజకవర్గము నుండి 1156 విగ్రహాలను సేకరిస్తున్నట్లు దీనికి ప్రతి ఒక్క గాంధీయవాదులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాముల అశోక్ ముదిరాజ్, ఎర్ర శంభు లింగారెడ్డి, పుచ్చకాయల వెంకటరెడ్డి, మారుపాక నరసయ్య, కన్నయ్య, శివకోటి ఆంజనేయులు, ఝాన్సీ రాణి, జివ్వగూడెం సర్పంచ్ చింత అనిల్, నార్కట్‌పల్లి సర్పంచ్ భరత్, పి. గోవర్ధన్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ గౌడ్,అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రముఖులు, సభ్యులు కలిసి విజయవంతం చేశారు.



# పేదింటి ఆడబిడ్డ పెళ్లి కానుకగా ఆర్థిక సాయం అందజేత

జహీరాబాద్ ఏప్రిల్ 1 మనం న్యూస్: జహీరాబాద్ మండల పరిధిలోని హుగ్గేల్లీ గ్రామంలో సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న సర్పంచి పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన మాట నిలబెట్టుకున్నారు.ఎన్నికల సమయంలో గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు బుధవారంనాడు ( పుట్టి సిద్దమ్మ-కీ.శే.కిష్టన్న) కూతురు పుట్టి తులసి వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, పెళ్లికానుకగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచి పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసా గిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి,యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు,సీనియర్ నాయకులు మునిందర్ రెడ్డి,రాములు,వెంకట్ రెడ్డి, పాండురంగారెడ్డి, నరేష్, సిద్దారెడ్డి, నిఖిల్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.